**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.23-03-2018.**

# పోలీస్ విధులకు ఆటంకం కలిగించిన నిందితులకు జరిమానా

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని సూర్యారావు పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో 2013వ సంవత్సరంలో **క్రైం.నెం.29/2013 సెక్షన్ 332 రెడ్ విత్ 34 ఐ.పి.సి** కేసులో నిందితులైన మధురానగర్ మరియు సూర్యారావు పేట పి.డ.బ్ల్యూ.డి గ్రౌండ్ ఇరిగేషన్ క్వార్టర్స్‌కు చెందిన 1) గిరగాని సోమశాఖర్(27), 2) గిరగాని అన్వేష్(25), 3) గొడుగు రాము(24)లకు ఈ రోజు అనగా ది.23.03.2018న మూడవ అడిషినల్ చీఫ్ మెట్రోపాలిటన్ మెజస్ట్రేట్ కోర్టు వారు నిందితులకు ఒకొక్కరికి 2000లు చోప్పున ముగ్గరికి రూ.6,000 జరిమానా విదించడం జరిగింది.

వివరాల్లోకి వెళితే.. ది.25.01.2013వ తేది సివిల్ కోర్డు జంక్షన్ వద్ద సూర్యారావు పేట ఎస్.ఐ శ్రీ సాగర్ బాబు గారు, వారి సిబ్బంది అయిన కానిస్టేబుల్స్ శ్రీ రామారావు, శ్రీ దుర్గాప్రసాద్ మరియు శ్రీ వెంకట నరశింహారావులతో కలసి వాహనాల తనికీలు సాయంత్రం 06.30 గంటలకు నిర్వహిస్తుండగా ఎపి16బికె988 నెంబరు గల అప్పాచి మోటారు సైకిల్‌పై ఇద్దరు వ్యక్తులు అటుగా వస్తుండగా కానిస్టేబుల్ రామారావు ఆ మోటారు సైకిల్‌పై వస్తున్న ఇద్దరిని అపి ఎస్.ఐ గారి దగ్గర పెట్టగా వారి వాహన రికార్డును చూపించమని అడగగా సరైన రికార్డు లేనందున ఎస్.ఐ గారు బండిని దగ్గరలోని సూర్యారావు పేట పోలీస్‌స్టేషన్‌కు తీసుకుని వెళ్ళమని చెప్పగా అంతట రామారావు కానిస్టేబుల్ గారు మోటారు సైకిల్‌ను స్టాట్ చేస్తుండగా సోమశాఖర్, అన్వేష్‌లు బండిని అడ్డగించి, దౌర్జన్యంచేసి కానిస్టేబుల్ రామారావు విధులకు ఆటంక పరిచి అతని కుడిచేతిని మెలితిప్పి బండి తాళాలు లాకొనుచుండగా అటుగా వెళ్ళుచున్న మూడవ వ్యక్తి అయిన రాము కూడా వారితో పాటు కానిస్టేబుల్ రామారవు పై కలపడి దురుసుగా ప్రవర్తించడం జరిగింది. అంతట కానిస్టేబుల్ రామారావు సూర్యారావు పేట పోలీస్‌స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు సూర్యారావు పేట పోలీస్‌స్టేషన్ ఎస్.ఐ శ్రీ సిహెచ్.ప్రకాష్ గారు కేసు నమోదు చేసి దర్యాప్తుచేసినారు.

దర్యాప్తులో భాగంగా నిందితులైన మధురానగర్ మరియు సూర్యారావు పేట పి.డ.బ్ల్యూ.డి గ్రౌండ్ ఇరిగేషన్ క్వార్టర్స్‌కు చెందిన 1) గిరగాని సోమశాఖర్(27), 2) గిరగాని అన్వేష్(25), 3) గొడుగు రాము(24) పై కేసు నిరూపించ బడటంతో ఈ కేసులో అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రాసిక్యూషన్ తరుపున శ్రీ జె.విజయలక్ష్మి గారు, ఈ కేసులో సి.యమ్.ఎస్ సహకారంతో, ముద్దాయిలను విచారించి నేరం ఋజువైనందున, మూడవ అడిషినల్ చీఫ్ మెట్రోపాలిటన్ మెజస్ట్రేట్ కోర్టు జడ్జి శ్రీ ఇందిరా ప్రియదర్శిని గారు నిందితులకు ఒకొక్కరికి రూ.2000లు చోప్పున ముగ్గరికి రూ.6,000 జరిమానా విదించడం జరిగింది.

---xx---